ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 181 | పేజీలు: 6 | వెల: రూ.3/- | గురువారం 8 అక్టోబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



# దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### కోట్లాది మంది విశ్వాసమే నా అతిపెద్ద బలం

### విఘ్నహర్త ఆశీస్సులతో దేశం ప్రగతిపథంలో సాగాలి

### 25 ఏళ్ల ప్రస్థానంపై ప్రధాని నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (ప్రభాత ఉదయం)**

సీఎం, పీఎంగా 25 ఏళ్ల అధికార ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ తన రాజకీయ జీవితం, వ్యక్తిగత అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, తన జీవితంలోని ప్రతి క్షణం, ప్రతి సంఘటన తనకు ఎన్నో విలువైన పాఠాలు నేర్పించాయని తెలిపారు. సాధించిన ప్రతి విజయం తనను మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపించిందని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, “దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే నా గొప్ప ఆస్తి. ఈ ..మిగతా 2లో



# జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్తత

### సీఈసీ జ్ఞానేశ్ రాజీనామాకు విపక్ష ఎంపీల పట్టు

### రోడ్డుపై పడుకుని ప్రియాంక నిరసన.. రాహుల్, ప్రియాంక సహా ఎంపీల అరెస్టు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (ప్రభాత ఉదయం)**

దిల్లీలో మరోసారి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. విపక్ష ఎంపీల సమావేశం అనంతరం, ఈసీ కార్యాలయానికి వెళ్లడానికి ప్రతిపక్ష ఎంపీలు సిద్ధంకావడంతో ఎన్నికల కమిషన్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున పోలీసులను మోహరించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తీరును ఖండిస్తూ, ఆయన రాజీనామా డిమాండ్‌తో విపక్ష ఇండియా కూటమి ఎంపీలు జంతర్‌మంతర్ వద్ద ఆందోళనకు దిగారు.జంతర్ మంతర్ నిరసనలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు జ్ఞానేశ్ ద్వారా ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడితే తనపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేస్తున్నారని, వాటిని తాను మెడల్స్ భావిస్తానని తెలిపారు. ఇప్పటి వరకు తనపై 45 ఎఫ్‌ఐఆర్‌లు ఉన్నాయని, 100 మెడల్స్ సాధించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఈసీని కలుద్దామని 300 మంది వెళితే మాకు అనుమతి నిరాకరించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు పదవిలో కొనసాగే అర్హత లేదు. మా దృష్టిలో ఆయన చట్టబద్ధమైన అధికారి కాదు. దేశద్రోహులపై చర్యలు తీసుకునే వరకు మా పోరాటం ఆగదు” అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. సీఈసీకి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సహా విపక్ష ఎంపీలు బస్సుల్లో జంతర్‌మంతర్‌కు బయలుదేరగా, వారిని అడ్డుకోవడానికి వందలాది ..మిగతా 2లో



# పోరాటం ఆపేది లేదు..

## బీజేపీని దేశ ప్రజలు క్షమించరు..



### మోదీ, అమిత్ షా నిరంకుశత్వం

### ప్రజాస్వామ్యయుత ఆందోళనకు అడ్డు

### సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌తో వైదొలగాలి

### ప్రధాని మోదీ రాజీనామా చేయించాలి

### ఢిల్లీ పోలీసులపై సీఎం రేవంత్ ఆగ్రహం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (ప్రభాత ఉదయం)**

దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా ఇండియా కూటమి ముఖ్య నాయకులను ఢిల్లీ పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బారాఖంబ పోలీస్ స్టేషన్‌లో ఉన్న రాహుల్ గాంధీని కలిసేందుకు వెళ్లిన తనను కూడా పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించడం పై తీవ్ర అసహనం వ్యక్తం ..మిగతా 2లో

# నిరసనల వేళ ఈసీ నిర్ణయం

### ఓటర్ల నమోదుకు స్పెషల్ డ్రైవ్... సర్ పూర్తయిన రాష్ట్రాల్లో అమలు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (ప్రభాత ఉదయం)**

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ పై రాజకీయ వివాదం కొనసాగుతున్న వేళ భారత ఎన్నికల సంఘం కీలక చర్య చేపట్టింది. ‘సర్’ ప్రక్రియ పూర్తయిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల నమోదుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనుంది. జాబితాలో చోటు దక్కని అర్హులైన ఓటర్లు, కొత్తగా ఓటు హక్కు పొందిన యువత కోసం ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించాలని ఎన్నికల అధికారులను ఆదేశించింది. ‘సర్’కు ముందు ఓటర్ల జాబితాలో పేరు ఉండి.. సవరణ తర్వాత కనిపించని అర్హులైన వ్యక్తులను ఈ ప్రత్యేక కార్యక్రమంలో గుర్తించనున్నారు. అలాగే 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లు, యువ ఓటర్లు కూడా తమ పేర్లను నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోనున్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో బూత్ స్థాయి అధికారులు కీలక పాత్ర పోషించనున్నారు. వారు ‘సర్’కు ముందు ఉన్న ఓటర్ల జాబితాను, ప్రస్తుత జాబితాను పోల్చి.. గతంలో పేరు ఉండి ప్రస్తుతం కనిపించని వారి వివరాలను గుర్తిస్తారు. అవసరమైన చోట ఇంటింటికీ వెళ్లి వివరాలను ధ్రువీకరిస్తారు. వ్యక్తి అర్హుడిగా తేలితే ..మిగతా 2లో

# ప్రపంచ సంస్థలకు హైదరాబాద్ గమ్యస్థానం

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు




**హైదరాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత ఉదయం)**

తెలంగాణకు ఉన్న అతిపెద్ద బలం యువతలోని నైపుణ్యం, ప్రతిభ, ప్రపంచ స్థాయి పోటీతత్వమేనని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఈ ప్రతిభ కారణంగానే హైదరాబాద్ సాంకేతిక, ఆవిష్కరణ, ఆర్థిక సేవలు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు (జీసీసీ) దేశంలోనే ప్రముఖ గమ్యస్థానంగా ఎదుగుతోందని వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లో బుధవారం నాడు జరిగిన డిఇ షా షా ఇండియా 30వ వార్షికోత్సవ వేడుకల్లో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొని ..మిగతా 2లో

# అడుగంటిన భూగర్భజలాలు

- రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం
- ఏర్పడిన తీవ్ర కరువు పరిస్థితులు
- నీరు లేక ఎండిపోతున్న బోరుబావులు
- రిజర్వాయర్లలో తగ్గిన నీటి మట్టాలు
- తాగునీటికి తీవ్ర ఇబ్బందులు తప్పవా?
- సాగునీరుపై రైతన్నల ఆశలు గల్లంతే!

3

# దసరాకు ఏడు వేల ప్రత్యేక బస్సులు

## ప్రత్యేక బస్సుల ఛార్జీలలో మార్పు

**హైదరాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత ఉదయం)**




దసరా పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్య స్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. ఈ పండుగకు 7 వేల ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం నిర్ణయించింది. ఇందులో భాగంగా కరీంనగర్ జోన్ నుంచి మొత్తం 3533 బస్సులు నడుపుతోంది. రీజియన్ల వారిగా ఆదిలాబాద్ 431, నిజామాబాద్ 719, కరీంనగర్ 1175, వరంగల్ 530, ఖమ్మం 678, హైదరాబాద్ జోన్ నుంచి 2155 బస్సులు నడుపుతుండగా రీజియన్ల వారిగా మహబూబ్ నగర్ 645, మెదక 255 , నల్గొండ 815, రంగారెడ్డి 440. అలాగే గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1312 దసరా పండగ కు ప్రత్యేక సర్వీసు లను నడపాలని టీజీఎస్ ఆర్టీసీ నిర్ణయించింది. ప్రధానంగా ..మిగతా 2లో



## ఉత్తరప్రదేశ్‌లోని

# ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురు టెన్నిస్ క్రీడాకారుల మృతి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (ప్రభాత ఉదయం)**

ఉత్తరప్రదేశ్‌లోని పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేపై బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. రహదారిపై ఆగి ఉన్న ఒక ట్రక్కును కారు వెనుక నుంచి అతివేగంగా ఢీకొన్న ఘటనలో ..మిగతా 2లో

# బీసీ-ఏ కోసం కదం తొక్కిన ముదిరాజులు





**బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి చేర్చాలని డిమాండ్ చేస్తూ**

**జిన్నారం తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ**

**ఆర్ఐ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించిన ముదిరాజ్ నాయకులు**

**పటాన్ చెరు, అక్టోబర్ 7( ప్రభాత ఉదయం)**

ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ కేటగిరీలోకి చేర్చాలని డిమాండ్ చేస్తూ పటాన్‌చెరు నియోజకవర్గంలోని జిన్నారం మండల ముదిరాజులు కదం తొక్కారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు భారీగా తరలివచ్చి జిన్నారంలో ర్యాలీ నిర్వహించారు.జిన్నారం మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘాల నాయకులు, సభ్యులు ఒకచోట చేరి బీసీ-ఏ డిమాండ్‌పై నినదించారు. భారీ ర్యాలీగా జిన్నారం తహసీల్దార్ కార్యాలయం వరకు చేరుకుని తమ నిరసనను వ్యక్తం చేశారు. ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి చేర్చి తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ర్యాలీ అనంతరం ముదిరాజ్ నాయకులు జిన్నారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ముదిరాజుల ప్రధాన డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని కోరారు. ముదిరాజ్ నాయకులు సమర్పించిన వినతిపత్రంపై ఆర్ఐ శ్రీనివాస్ స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ముదిరాజుల డిమాండ్‌పై సంబంధిత అధికారులకు నివేదిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర బీసీ-ఏ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గుండ్లపల్లి శ్రీనివాస్, బాలు గారి నర్సింలు, ముదిరాజ్ సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అడ్వైజర్ రవి, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గంగు రమేష్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ పోరాట సమితి మండల అధ్యక్షుడు సుంకరబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే ముదిరాజ్ నాయకులు నరసింగరావు, మల్లేష్, వీర్నాల సత్యనారాయణ, మాణిక్యం, బాల్రాజ్, వెంకటేష్‌తో పాటు వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దసరాకు ఏడు వేల
# ప్రత్యేక బస్సులు

**మొదటి పేజీ తరువాయి...**

ఈ నెల 9,10,16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేసింది. అలాగే, ఈ నెల 25, 26 తేదీల్లో తిరుగు ప్రయాణ రద్దీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ (నల్ల చెరువు) , ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్బీ, బోయిన్పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనుంది. ప్రధాన పండుగులు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వాటిని ఆయా రూట్లలో నడిపిస్తుంది. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.5 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ప్రతి ప్రధాన పండుగకు 1.5 వరకు టికెట్ ధరలను ఉమ్మడి కార్పొరేషన్ గా ఉన్నప్పటి నుండి అమలు చేస్తుంది. టీజీఎస్ఆర్టీసీ ఏర్పడిన నాటి నుండి ప్రతి ప్రధాన పండుగకు దీన్ని అమలు చేస్తుంది.ఈ దసరా పండుగకు నడిపే ప్రత్యేక బస్సులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం 1.5 వరకు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సులకు మాత్రమే సవరించిన చార్జీలు వర్తిస్తాయి. ఈ నెల 9, 10,16,17 తేదీలతో పాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 25,26 తేదీల్లో మాత్రమే సవరించిన చార్జీలు అమల్లో ఉంటాయి. స్పెషల్ బస్సులు మినహా రెగ్యులర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా దసరా కు నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స ప్రెస్ రెగ్యులర్ , స్పెషల్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుందని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి స్పష్టం చేశారు. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ ను వెబ్ సైట్ లో బుక్ చేసుకోవాలని యాజమాన్యం తెలిపింది. దసరా కు స్వంత ఊర్లకు వెళ్లే ప్రయాణీకులు ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 లలో సంప్రదించాలని యాజమాన్యం సూచించింది.

## ప్రపంచ సంస్థలకు హైదరాబాద్ గమ్యస్థానం

**మొదటి పేజీ తరువాయి...**

ప్రసంగించారు. హైదరాబాద్‌లో డీఈ షా మూడు దశాబ్దాల ప్రస్థానం నగరంపై, తెలంగాణలోనిూ ప్రతిభావంతులైన మానవ వనరులపై ఆ సంస్థకు ఉన్న దీర్ఘకాలిక విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా డిఇ షా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్లు ఎడ్డీ ఫిష్మన్, అనూప్ ప్రసాద్, నీల్ కాట్జ్‌కు మంత్రి అభినందనలు తెలిపారు. సంస్థ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్లు చైతన్య గొర్రెపాటి, లక్ష్మీ ప్రసాద్ కోనేటితో పాటు సంస్థలోని మొత్తం బృందానికి శుభాకాంక్షలు చెప్పారు. హైదరాబాద్ సామర్థ్యాన్ని తొలినాళ్లలోనే గుర్తించిన ప్రపంచస్థాయి ఆర్థిక, సాంకేతిక సంస్థల్లో డిఇ షా ఒకటని శ్రీధర్‌బాబు అన్నారు. 1996లో హైదరాబాద్‌లో తొలి భారత కార్యాలయాన్ని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. "సుమారు 20 మందితో ప్రారంభమైన డిఇ షా ఇండియా ప్రస్థానం ఇవ్వాళ హైదరాబాద్, బెంగళూరు, గురుగ్రామ్‌లలో 2,000 మందికి పైగా ఉద్యోగులతో విస్తరించింది. సాంకేతికత, ఆర్థిక పరిశోధన, ఫైనాన్షియల్ ఆపరేషన్స్, కార్పొరేట్ విభాగాల్లోని సంస్థ బృందాలు ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్నాయి" అని మంత్రి తెలిపారు. మూడు దశాబ్దాలుగా డీఈ షా సాధించిన వృద్ధి హైదరాబాద్ ఎదుగుదలతో ముడిపడి ఉందన్నారు. నగరం ఇప్పుడు ప్రపంచస్థాయి సాంకేతిక, ఆర్థిక సేవల సంస్థలకు కేంద్రంగా మారిందని చెప్పారు. "హైదరాబాద్ గత మూడు దశాబ్దాల్లో ఎంతో మారింది. సాంకేతికత, ఆవిష్కరణలు, ఆర్థిక సేవలు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు దేశంలోనే ప్రముఖ కేంద్రంగా ఎదిగింది. యువతలోని నైపుణ్యం, ప్రతిభే మన ప్రధాన బలం" అని శ్రీధర్‌బాబు అన్నారు. ప్రపంచ సంస్థలు కేవలం తమ కార్యకలాపాలను నిర్వహించే ప్రదేశంగా కాకుండా.. కొత్త ఆవిష్కరణలు, అత్యున్నత విలువ కలిగిన కార్యకలాపాలు, భవిష్యత్ సాంకేతికతల అభివృద్ధికి తెలంగాణను కేంద్రంగా ఎంచుకునేలా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. "ప్రపంచ సంస్థలు ఇక్కడ విస్తరించాలి. ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి. అత్యున్నత నైపుణ్యంతో కూడిన ఉద్యోగాలను సృష్టించాలి. ఇందుకు అవసరమైన అనుకూల వాతావరణాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తోంది" అని చెప్పారు. డిఇ షా నియోపొలిస్‌లో ఏర్పాటు చేస్తున్న కొత్త కార్యాలయాన్ని మంత్రి స్వాగతించారు. హైదరాబాద్‌పై సంస్థకు ఉన్న దీర్ఘకాలిక నమ్మకానికి ఇది మరో నిదర్శనమన్నారు. "నియోపొలిస్‌లో డిఇ షా ఏర్పాటు చేస్తున్న కొత్త కార్యాలయం కేవలం మరో కార్యాలయం కాదు. హైదరాబాద్ భవిష్యత్తుపై, తెలంగాణ వృద్ధి ప్రయాణంపై ఆ సంస్థకు ఉన్న విశ్వాసానికి ఇది బలమైన సంకేతం" అని శ్రీధర్‌బాబు అన్నారు. కొత్త కార్యాలయం ద్వారా హైదరాబాద్‌లో డీఈ షా కార్యకలాపాలు మరింత విస్తరించేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. "ఈ విస్తరణను తెలంగాణ స్వాగతిస్తోంది. రానున్న రోజుల్లో డీఈ షా రాష్ట్రంలో మరింతగా విస్తరిస్తుందని ఆశిస్తున్నాం" అని మంత్రి చెప్పారు.

## జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్తత

**మొదటి పేజీ తరువాయి...**

మంది భద్రతా బలగాలు మోహరించాయి. ఈ క్రమంలో జంతర్‌మంతర్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.ఢిల్లీ పోలీసుల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "ఎంపీలతో ప్రవర్తించే తీరు ఇదేనా? ఎంపీలను కొడతారా? ఈడ్చి పడేస్తారా? ఈసీని కలుద్దామని ఎంపీలు అడగడం నేరమా?" అంటూ మండిపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, విపక్ష ఎంపీలను పోలీసులు అరెస్టు చేశారు. మల్లికార్జున ఖర్గేమంగళవారం ఆకాశవాణి భవన్ ప్రాంగణంలోకి అనుమతి లేకుండానే ప్రవేశించారనే ఆరోపణలపై రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ఎంపీలపై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీనిపై స్పందించిన కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ్య ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే కేంద్రంపై తీవ్ర విమర్శలు చేశారు. తమపై ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు. 'మాపై ఎన్ని కేసులు పెట్టినా, ఎంతలా బెదిరించాలని చూసినా మేం భయపడేది లేదు. నవ్వుతూనే ముందుకెళ్తాం. ప్రజల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది' అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చన్నీ కూడా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లాలనుకుంటున్నా పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని, వారు గూండాయిజానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా పోతోందని మండిపడ్డారు. ఇదే అంశంపై స్పందించిన మరో కాంగ్రెస్ ఎంపీ పవన్ ఖేరా- శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం తమ ప్రజాస్వామ్య హక్కు అని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ని ప్రస్తావిస్తూ జంతర్ మంతర్ నిరసన ప్రదేశమైనప్పుడు అక్కడికి కూడా ఎంపీలను అనుమతించకపోతే ఎక్కడ ఆందోళన చేయాలని ప్రశ్నించారు. ఇక సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సహా కేంద్ర ప్రభుత్వంపైనా తమ పోరాటం కొనసాగుతుందని ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా వ్యాఖ్యానించారు. వరుసగా రెండో రోజు ప్రతిపక్షాల ఆందోళనసర్ ప్రక్రియపై ప్రతిపక్షాల ఆందోళన వరుసగా రెండో రోజు కొనసాగింది. మంగళవారం రోజు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లిన ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు. తర్వాత రాహుల్, ప్రియాంక గాంధీ సహా కొందరు ఆకాశవాణి భవన్ ప్రాంగణంలో నిరసన కొనసాగించారు. దాదాపు 9 గంటల పాటు ఆందోళన తర్వాత పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇక బుధవారం మధ్యాహ్నం ఖర్గే నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు సమావేశపై తదుపరి కార్యాచరణపై చర్చించారు. అనంతరం జంతర్ మంతర్‌వైపు ర్యాలీగా బయల్దేరారు. ఈ నేపథ్యంలోనే ఢిల్లీలోని జంతర్ మంతర్ పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక్కడ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలనేది వారి ప్రధాన డిమాండ్‌గా ఉంది.

## పోరాటం ఆపేది లేదు..

**మొదటి పేజీ తరువాయి...**

చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తోందని ఆరోపించారు. ఓటు హక్కును హరిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తే దేశ ప్రజలు బీజేపీని ఏమాత్రం క్షమించరని ఘాటుగా హెచ్చరించారు. ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించినది కాదని, యావత్ దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసమని రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. అక్రమ నిర్బంధాలు, పోలీసుల దౌర్జన్యాలతో కాంగ్రెస్ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని, లాఠీలు, అరెస్టులతో పోరాటాలను ఆపడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు.ఓట్ల తొలగింపు వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం తీరు అత్యంత వివాదాస్పదంగా మారిందని, నిష్పక్షపాతంగా వ్యవహరించడంలో విఫలమైన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర పాలకుల్లో పెరిగిపోతున్న అసహనానికి ఈ అక్రమ అరెస్టులే నిదర్శనమని, ప్రజల హక్కులను కాపాడే వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు రాహుల్‌గాంధీకి మద్దతుగా దీక్ష చేపడతానన్న కాంగ్రెస్ పార్టీ నేత జగ్గారెడ్డి తెలిపారు. బీజేపీ, ఈసీకి వ్యతిరేకంగా రాహుల్ పోరాటం చేస్తున్నారన్న జగ్గారెడ్డి రాహుల్‌కు మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.



## నూతన కార్యవర్గాన్ని ఆత్మీయంగా సత్కరించిన అల్ఫోర్స్ నరేందర్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7 (ప్రభాత ఉదయం):**

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ విద్యా సంస్థల కేంద్ర కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు అయినటువంటి కరీంనగర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గానికి నిర్వహించిన సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ అనేది మానవతా సేవలను అందించే ప్రముఖ స్వచ్ఛంద సంస్థ అని. విపత్తులు, అత్యవసర పరిస్థితులు, ఆరోగ్య సేవలు మరియు సామాజిక సేవల ద్వారా ప్రజలకు సహాయం చేయడం దీని ప్రధాన లక్ష్యమని ఈ సొసైటీ రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్తం నిలువలను పెంచడంలో సహకరించడం, ప్రజలను ఆరోగ్యం, పరిశుభ్రత మరియు ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించడం, యువతలో సేవా భావం స్వచ్ఛంద సేవ స్ఫూర్తి మరియు మానవత విలువలను పెంపొందించడం దీని ప్రధాన లక్ష్యమని వారు చెప్పారు ఈ సంస్థ అవసరమైన వారికి ఆరోగ్య, సామాజిక మరియు అత్యవసర సమయాల్లో అందించడం, ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణ సహాయం మరియు మానవతా సేవలు అందిస్తుందని చెప్పారు. సన్మానం పొందిన వారి వివరాలు ,పీ.కేశవరెడ్డి-గౌరవ ఛైర్మన్, చైర్మన్ - సంగెం లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు వి.రాధాకృష్ణారెడ్డి,,ట్రెజరర్ గోనె శ్రీనివాస్ ,స్టేట్ ఈసీ మెంబర్ ,కే మహేశ్వర్ ,యూత్ కోఆర్డినేటర్ ఏం.రాకేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు ,ఇంజనీర్ కోల అన్నారెడ్డి, పీ. విద్యాసాగర్, సిహెచ్ సురేష్, పి.శ్రీహరి రెడ్డి, ఆర్.శ్రీనివాస్, పి.నరేందర్, హెచ్.రాజిరెడ్డి, కే.మనోహరావ్, ఏ. మునిందర్ .ఈ కార్యక్రమంలో దారం శ్రీనివాస్ రెడ్డి , కరీంనగర్ జిల్లా టి ఎన్ జీ ఓస్ అధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, సర్దార్ హర్మిందర్ సింగ్, రాష్ట్ర బాధ్యులు,టి ఏన్ జీ ఓస్ , రాజేష్ భరద్వాజ్, టౌన్ ప్రెసిడెంట్,టి ఏన్ జీ ఓస్ , సుమంత్ రావు, టౌన్ సెక్రటరీ, టి ఏన్ జీ ఓస్ విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాతృభూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది" అని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, "దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే నా గొప్ప ఆస్తి. ఈ ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాతృభూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది" అని అన్నారు.బాధ్యతలను ఒక లక్ష్యంగా మార్చుకున్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కార్యాచరణే తన మతమని, భగవద్గీత బోధించిన 'కర్మణ్యే వాధికారస్తే' మార్గంలోనే నడుస్తున్నానని చెప్పారు. తాను ఎప్పుడూ కీర్తి ప్రతిష్టల గురించి పట్టించుకోలేదని, కేవలం దేశం కోసం పని చేయడమే తన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాతికేళ్ల పాటు ప్రభుత్వం అధినేతగా కొనసాగుతానని తాను అసలు ఊహించలేదని, తన కెరీర్ ఇలా సాగుతుందని అసలు ఊహించలేదు అన్నారు. "దేశం నాకు చాలా ఇచ్చింది. అందుకే దేశం పట్ల నా బాధ్యత అందరికంటే ఎక్కువగా ఉంటుంది. భారత్‌లోని ప్రతి పౌరుడికీ నాపై అత్యంత హక్కు ఉందని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను" అన్నారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ, "నేను దేశప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. 7 అక్టోబర్ 2001న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఎప్పటికైనా ఈ ఘట్టం వస్తుందని అనుకోలేదు. ఈరోజు ప్రభుత్వ అధినేతగా నిరంతరం సేవ చేస్తూ నేను 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాను. ఇది ప్రజల నిరంతర ఆశీర్వాదాల ఫలితం. బీజేపీ, ఎన్డీఏ, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం ఉన్న రాజకీయ సహచరులందరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నేను దేశ ప్రజల పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను" అన్నారు.

## నిరసనల వేళ ఈసీ నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి...**

అక్కడే ఫారం-6 దరఖాస్తును పూర్తి చేయించేందుకు సహకరిస్తారు. బూత్ స్థాయి అధికారులకు ఎన్నికల సంఘం నిర్దిష్ట లక్ష్యాన్ని కూడా ఇచ్చింది. ఒక్కో బీఎల్ఓ వారానికి 20 నుంచి 25 మంది ఓటర్లను పరిశీలించేలా, మొత్తం కార్యక్రమాన్ని సుమారు ఒక నెలలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఓటర్ల నమోదును సులభతరం చేసేందుకు బూత్ స్థాయి శిబిరాలు నిర్వహించాలని కూడా ఎన్నికల సంఘం ఆదేశించింది. ఇప్పటికే 'సర్' పూర్తయిన 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. 'సర్' ప్రక్రియపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల సంఘంపై, కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ రెండ్రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలో భారీ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం కీలక నిర్ణయాలు తీసుకుంది.

# నీటి దుర్వినియోగం.. రూ.20 వేల జరిమానా

**జూబ్లీహిల్స్‌లో 'అనగనగా' హోటల్‌పై జలమండలి చర్యలు**

**నీటి వనరులను వృథా చేస్తే కఠిన చర్యలు తప్పవు: ఎండీ అశోక్ రెడ్డి**

**హైదరాబాద్, అక్టోబర్ 7(ప్రభాత ఉదయం)**

నీటిని అనవసర అవసరాలకు వినియోగిస్తూ వృథా చేసిన ఘటనపై జలమండలి అధికారులు చర్యలు తీసుకుని రూ.20 వేల జరిమానా విధించి వసూలు చేశారు. ఈ ఘటన జూబ్లీహిల్స్ రోడ్ నం.45లో చోటుచేసుకుంది.జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రధాన రహదారిపై వెళుతుండగా, రోడ్ నం.45లోని ప్లాట్ నం.775-+లో ఉన్న 'అనగనగా' హోటల్ ప్రాంగణాన్ని నీటితో శుభ్రం చేస్తూ వృథా చేయడాన్ని గుర్తించారు.దీనిపై ఎండీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విలువైన సహజ వనరులని, వాటిని ఇలాంటి అవసరాలకు విచక్షణారహితంగా వినియోగించరాదని స్పష్టం చేశారు. సంబంధిత వారికి నోటీసు జారీ చేసి జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు.ఎండీ ఆదేశాల మేరకు సంబంధిత కె. గాయత్రి రెడ్డికి రూ.20,000 జరిమానా విధించి, ఆ మొత్తాన్ని అధికారులు వసూలు చేశారు.నీటి వనరుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎండీ పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రాంగణాలు, రహదారులు తదితరాలను శుభ్రం చేసేందుకు నీటిని అధికంగా వినియోగించడం మానుకోవాలని సూచించారు. తాగునీరు సహా నీటి వనరులను దుర్వినియోగం చేస్తూ వృథా చేసినట్లు గుర్తిస్తే నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# నందన వనం అపార్ట్మెంట్ ముందు
# సీసీ రోడ్డు నాణ్యతగా వేయాలి

**బుద్వేల్, అక్టోబరు 7 (ప్రభాత ఉదయం) :**

అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 118 నుంచి హైదర్ గూడ నందన వనం అపార్ట్మెంట్ మీదుగా బాపుఘాట్ వరకు మూసీ నది పరివాహక ప్రాంతంలో వేస్తున్న సీసీ రోడ్డు నాణ్యతగా ఉండేటట్లు చూడాలని స్థానికులు కోరుతున్నారు. నెల రోజుల క్రితం నందన వనం అపార్ట్మెంట్ ముందు వేసిన రోడ్డు కృంగిపోవడంతో దానిని తొలగించి తిరిగి రోడ్డు వేసు బిన్నారని, ఆ పరిస్థితి రాకముందే జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సీసీ రోడ్డు మళ్లీ మళ్లీ వేయడం వల్ల ప్రజా ధనం వృదా అయ్యే ప్రమాదం ఉందన్నారు.

**మురుగునీరు రోడ్డు లో లీకేజీ అవ్వడం వల్లే రోడ్డు పాడైంది : జీహెచ్ఎంసీ అత్తాపూర్ సర్కిల్ ఈఈ వెం కట శేషయ్య**

నందనవనం అపార్ట్మెంట్, రాజాపుష్ప అపార్ట్మెంట్ ప్రాంతాలలో వేస్తున్న రోడ్డు రాజాపుష్ప అపార్ట్మెం ట్ నుంచి వస్తున్న మురుగునీటి కారణంగా కృంగిపోయింది. డ్రైయినేజీ లైన్ వారు నేరుగా మూసీలోకి కలిపారని, అది లీకేజీ అయ్యి రోడ్డు పాడైంది. జలమండలి అధికారులకు నోటీసులు ఇచ్చాం. రాజా పుష్ప అపార్ట్మెంట్ వారికి కూడా నోటీసులు ఇచ్చాం. అందుకే రోడ్డును పట్టిష్టంగా వేయడానికి తిరిగి సీసీ రోడ్డు వేస్తున్నాం.

బాపుఘాట్ నుంచి హైదర్ గూడ మార్గంలో నందనవనం అపార్ట్ మెంట్ వద్ద వేసిన రోడ్డు ను తవ్వి తిరిగి వేయడానికి చేస్తున్న ఏర్పాట్లు వేసిన





నందనవనం అపార్ట్ మెంట్ వద్ద జరుగుతున్న పనులు

**సీసీ రోడ్డును నాణ్యతగా వేయాలి : సమ్మెట శ్రీనివాస్, హైదర్ గూడ**



లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వేస్తున్న సీసీ రోడ్డు నాణ్యతగా వేయాలి. లేనట్లయితే ప్రజలు ఇబ్బం దులు పడటమే కాకుండ ప్రజాధనం వృదా అయ్యే ప్రమాదం ఉంది. ఈ విషయంలో జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

సమ్మెట శ్రీనివాస్



పోలీసుల అదుపులో యువకులు

## పబ్లిక్ రోడ్లపై ప్రమాదకరమైన స్టంట్లు చేస్తున్న ముగ్గురు యువకుల అరెస్ట్

**బుద్వేల్, అక్టోబరు 7 (ప్రభాత ఉదయం):**

పబ్లిక్ రోడ్లపై అత్యంత ప్రమాదకరమైనన రీతిలో బైక్ స్టంట్లు చేస్తు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తు, సోషల్ మీడియా వేధికగా వికృత చేష్టలతో రచ్చ చేస్తున్న ఆకతాయి యువత పై అత్తాపూర్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టి నిందితులను అరెస్ట్ చేశారు. వివరాలను అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ ఎ సీతయ్య వివరాలను వెల్లడించారు. ఈ నెల 6వ తేదీన పెట్రోల్ విధుల్లో బాగంగా పిల్లర్ నెంబర్ 257 ఫ్లిప్ కార్డు గోడౌన్ వద్ద ముగ్గురు యువకులు నంబర్ ప్లేట్లు లేని మూడు హోండా డియో బైక్లపై తీవ్ర గందర గోళం సృష్టిస్తు విపరీతమైన వేగంతో వాహనాలు నడుపుతు ప్రాణాంతక స్టంట్లు చేస్తున్న వీడియో సోషల్ మీడియా లో వైరల్ అయినట్లు గుర్తించారు. ఈ వికృత దృశ్యాలను వారు ఇన్స్టాగ్రామ్ లో కూడా పోస్టు చేశారు. ఈ చర్యల వల్ల సాధారణ ప్రయాణికులకు తీవ్ర భయాందోళనలు కలుగడమే కాకుండ, రోడ్డు భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లింది. అత్తాపూర్ పెట్రోల్ కారు ఇన్చార్జి కె అంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి స్టం ట్లు చేస్తున్న కాచిగూడ నెహ్రునగర్ కు చెందిన మహ్మద్ మోహినుద్దీన్ అలియాస్ మోహిన్ (24), చార్మినార్ యాకుత్పుర కు చెందిన మహ్మద్ రిజ్వాన్ (21), కాచిగూడ కు చెందిన తోహిద్ (19)లను అరెస్ట్ చేశారు. వారి పై సెక్షన్లు 281, 125, 3(5) బీఎన్ ఎస్. సెక్షన్ 180, 181,184, 189,192 మోటారు వాహనాల చటం క్రింద కేసులు నమోదు చేశారు.




రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ఆర్ వెంకటేష్

## రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లో కొత్తగా చేరిన ప్రాంతాలకు ఎస్ఐ లుగా రాఘవేందర్, ప్రవీణ్ కుమార్లు

**రాజేంద్రనగర్, అక్టోబరు 7 (ప్రభాత ఉదయం) :**

రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి నూతనంగా విలీనమైన హైదర్షా కోట్, గంధంగూడ, బైరాగి గూడ, పీరం చెరువు ప్రాంతాలతో పాటు తెలంగాణ పోలీస్ అకాడమీ పరిసర ప్రాంతాలు, ఆర్మీ ఫైరింగ్ రేంజ్ ప్రాంతాలను రెండు సెక్టార్లుగా విభజించి సెక్టార్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని ఇన్స్ పెక్టర్ ఆర్ వెంకటేశ్ (8712663400) తెలిపారు. బైరాగిగూడ, గంధంగూడ, హైదర్షా కోట్ ప్రాంతాలను ఒక సెక్టార్ గా ఏర్పాటు చేసి ఎస్ఐ గా ప్రవీణ్ కుమార్ (9603045718) ను, పోలీస్ అకాడమీ, కిస్మత్పూర్, బండ్లగూడ, హిమాయత్ సాగర్ ప్రాంతాలకు ఎస్ ఐ గా రాఘవేందర్ ( 8897174892)లను ఫీబెల్ సిటీ, పీరంచెరువు, పోలీస్ అకాడమీ , హిమాయత్ సాగర్ ప్రాంతాలను ఒక సెక్టార్ గా ఏర్పాటు చేసి ఎస్ ఐ గా రాఘవేందర్ (8897174892) లను నియమించడం జరిగిందన్నారు. రాజేంద్రనగర్ సెక్టార్ కు ఎస్ఐ గా పి రాజ్ కుమార్(9849189197), బుద్వేల్ సెక్టార్ కు ఎస్ఐ గా జి ప్రశాంత్ రెడ్డి , (8712568395), హైదర్ గూడ సెక్టార్ కు ఎస్ ఐ గా షమా నూర్( 8712572102) లను నియమించడం జరిగిందన్నారు.




రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసిన జీహెచ్ఎంసీ చాంద్రాయణగుట్ట ఈ ఈ గా బాధ్యతలు తీసుకున్న భానుప్రతాప్

## కష్టపడి పనిచేయాలి

**బుద్వేల్ , అక్టోబరు 7 (ప్రభాత ఉదయం) :**

చాంద్రాయణగుట్ట, జంగంమెట్ సర్కిళ్లలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కష్టపడి పని చేయాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు. జీహెచ్ ఎంసీ చాంద్రాయణగుట్ట ఈ ఈ గా బాధ్యతలు స్వీకరించిన భాను ప్రతాప్ బుధవారం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బాగా పని చేయాలని సూచించారు.



హపీ హోమ్స్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధుల తో సమావేశం అయిన బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి

## హప్పీ హోమ్స్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమైన బీఆర్ఎస్ నేత కార్తీక్ రెడ్డి

**బుద్వేల్, అక్టోబరు 7 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ సర్కిల్ హప్పీ హోమ్స్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులతో బుధవారం బీఆర్ఎ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి సమావేశమైనారు. ఇటీవల 80 సంవత్సరాల జన్మదిన వేడుకలు జరుపుకున్న కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జీఎస్ విజయభూషణం ను కలసి యోగక్షేమాలు కనుగొన్నారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు సయ్యద్ హిదాయతుల్లా షఫీ, సుజాత్ పటేల్, ఖయ్యూం తదితరులు కార్తీక్ రెడ్డి ని కలసి కాలనీ లో ఉన్న సమస్యలను వివరించారు. హప్పీ హోమ్స్ కాలనీ మీదుగా పలు కాలనీల ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగిస్తున్న సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు ఎక్కువౌతున్నాయని, ఫుట్పాత్ తొలగించి రోడ్డు ను విస్తరించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కాలనీలో రోడ్ల సమస్యలు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటన్నింటిని చేపించేలా చూడాలన్నారు. ఈ పర్యటన లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలన్ సుబాష్ రెడ్డి, పి జీవన్ దాస్ తదితరులున్నారు.



కాటేదాన్ లో డ్రైవర్ లతో సమావేశమైన టీడీపీ నాయకులు ఉస్కేమూరి విజయ్ కుమార్

## డ్రైవర్ల సంక్షేమానికి బోర్డు ఏర్పాటు చేయాలి

**బుద్వేల్, అక్టోబరు 7 (ప్రభాత ఉదయం)**

అన్ని రకాల వాహనాలను నడిపే డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని టీడీపీ మైలార్దేవువల్లి డివిజన్ నాయకులు యు విజయ్ కుమార్ అన్నారు. బండి చక్రాలు కదిలితేనే డ్రైవర్ల కుటుంబాలలో నివాసం ఉండే వారి కడుపు నిండుతుందని గుర్తు చేశారు. డ్రైవర్ల సంక్షేమం కోసం డ్రైవర్ల సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి లైసెన్సు డ్రైవర్ కు రూ. 50లక్షల భీమా కల్పించాలన్నారు. డ్రైవర్ల కుటుంబాలకు ఆరోగ్య కార్డులు అందించి వైద్యసేవలు అందించాలన్నారు. ఎవరైన డ్రైవర్లు సహజ మరణం పొందితే రూ. 20లక్షలు భీమా అం దజేయాలన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్ గౌడ్, వి శ్రీనివాస్, ఎండీ ఇక్బాల్, అబ్దుల్ కరీం, ఎండీ మోసిన్, పి లక్ష్మణ్, ఎం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



గగన్ పహాడ్ నుంచి కాటేదాన్ వరకు అసంపూర్తిగా చేసిన డ్రైనేజీ పనులను చూపుతున్న బీజేపీ నాయకులు

## గగన్ పహాడ్- కాటేదాన్ మార్గంలో జలమండలి చేస్తున్న పనులు త్వరగా పూర్తి చేయాలి

**బుద్వేల్, అక్టోబరు 7 (ప్రభాత ఉదయం)**

గగన్ పహాడ్ - కాటేదాన్ రహదారిలో పెండింగ్ లో ఉన్న జలమండలి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడకుండ చూడాలని బీజేపీ నాయకులు జోగి రవి, అడికె రాజు, సూరెడ్డి వినయ్ రెడ్డి, అడికె మహేందర్ లు కోరారు. ఈ మార్గంలో చాలా కాలంగా పనులు కొనసాగుతుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బం దులకు గురౌతున్నారన్నారు.



దుర్గా నగర్ లో అధికారులతో కలిసి సమస్యలు తెలుసుకుంటున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## దుర్గానగర్ లో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట : ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

**బుద్వేల్, అక్టోబరు 7 (ప్రభాత ఉదయం)**

దుర్గా నగర్ కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సౌకర్యం, మోరి, నాలా సమస్యల పరిష్కారం, సీసీ రోడ్లను నిర్మించి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్ తెలిపారు. బుధవారం అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లోకపెద్ద మల్లారెడ్డి, జలమండలి రాజేంద్రనగర్ జనరల్ మేనేజర్ సాయి లక్ష్మీ, డిప్యూటీ జనరల్ మేనేజరు మహేశ్ ప్రసాద్, జియావుద్దీన్, ఖాదర్, జీహెచ్ఎంసీ ఈఈ వెంకట శేషయ్య లతో కలసి ఆయన దుర్గానగర్ కాలనీ లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు డ్రైనేజీ సమస్యలు, మ ఎరుగునీటి సమస్యలు, నాలా సమస్యల గురించి మొరపెట్టుకున్నారు. వర్షం వస్తే రోడ్లు చెరువుల్లా మారుతున్నాయన్నారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జలమండలి అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలు ఇబ్బందులు పడకుండ చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్ ధనుం జయ. టి దేవదాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, భాషా, శ్రీనివాస్, బి గట్టయ్య, లక్ష్మారెడ్డి, ఈశ్వ ర్ పంతులు, శేఖర్, యేసు, జగదీశ్, రాము, అనిల్, పెంటి తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల సీఎం హామీ సాకారం దిశగా అడుగులు:

**పద్మశాలి నామినేటెడ్ ఎమ్మెల్సీ రేసులో రాహుల్ గాంధీ 'నారీ న్యాయ్' సిద్ధాంతానికే అగ్రతాంబూలం.. రెండు దశాబ్దాలుగా పార్టీని వీడని ఏకైక మహిళా వాయిస్ జక్కని అనిత అభ్యర్థిత్వానికి ఊపు**

**హైదరాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత ఉదయం)**

సిరిసిల్ల చేనేత రాజన్న గడ్డపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా... నవంబర్‌లో ఖాళీ కాబోయే మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక స్థానాన్ని పద్మశాలి సామాజిక వర్గానికి కేటాయించే నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో సామాజిక సమతుల్యతకు ( సోషల్ ఇంజనీరింగ్ ) ఒక సరికొత్త దిక్సూచిగా మారబోతోంది. కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా నినదిస్తున్న 'నారీ న్యాయ్' (మహిళా ప్రాతినిధ్యం), బీసీ సామాజిక న్యాయం, కష్టకాలంలో నిలబడిన గ్రౌండ్ లెవెల్ కార్యకర్తలకు గుర్తింపు అనే మూడు ప్రధాన సిద్ధాంతాల కలయికగా జక్కని అనిత అభ్యర్థిత్వం బలంగా తెరపైకి వచ్చింది. ఈ మేరకు పద్మశాలి సంఘాలు, చేనేత ఐక్యవేదికలు ఆమెకు మద్దతుగా అధిష్టానానికి విజ్ఞప్తులు పంపుతున్నాయి.

**రెండు దశాబ్దాల తిరుగులేని విధేయత -- పార్టీ మారకుండా నిలబడిన ఏకైక మహిళా వాయిస్:**

తెలంగాణ రాజకీయాల్లో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన పలువురు నేతలు కాలక్రమేణా వివిధ రాజకీయ ప్రయోజనాల కోసం ఇతర పార్టీల వైపు వెళ్లినప్పటికీ... జక్కని అనిత గారు 2005 నుండి గత రెండు దశాబ్దాలుగా ఎన్నడూ ప్రక్కచూపులు చూడకుండా, తీవ్ర సంక్షోభ సమయాల్లోనూ కాంగ్రెస్ జెండాను వీడకుండా, పార్టీలోనే బలంగా నిలబడిన ఏకైక పద్మశాలి మహిళా నాయకురాలిగా గుర్తింపు పొందారు. ఉన్నత విద్యా నేపథ్యం , సంస్థాగత అనుభవం:

రాజకీయ శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యావంతురాలైన ఆమె... ఎన్ఎస్‌యూఐ నుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా, ఐవైసీ నేషనల్ కోఆర్డినేటర్‌గా, టీపీసీసీ సెక్రటరీ , పర్మనెంట్ ఇన్వైటీగా ఎదిగిన నిఖార్సయిన లీడర్. 2023 అసెంబ్లీ ఎన్నికలలో టీపీసీసీ వార్ రూమ్ కోఆర్డినేటర్‌గా, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో వార్ రూమ్ కో-చైర్‌పర్సన్‌గా , ఇటీవల మున్సిపల్ ఎన్నికల మీడియా కోఆర్డినేషన్ కమిటీ మెంబర్‌గా వ్యవహరిస్తూ కాంగ్రెస్ విజయాల్లో తెరవెనుక అత్యంత కీలక వ్యూహాత్మక పాత్ర పోషించారు



**గవర్నర్ కోటా సమీకరణాలు -- అనిత కే ఎందుకు సానుకూలం?**

ప్రస్తుతం కాంగ్రెస్ వర్గాల్లో నడుస్తున్న అంతర్గత చర్చల ప్రకారం... ఈసారి భర్తీ చేయబోయే మూడు గవర్నర్ కోటా స్థానాల్లో రెండింటిని వెనుకబడిన తరగతులకు కేటాయించాలని అధిష్టానం యోచిస్తోంది.

బీసీ కోటాలో ముదిరాజ్ లేదా ఇతర సామాజిక వర్గాలతో పాటు, పద్మశాలి కోటాలో పురుషుల పేర్లు (ఎరవత్రి అనిల్, పున్నా కైలాష్ నేత తదితరులు) పరిశీలనకు వచ్చినప్పటికీ... పార్టీ యొక్క జాతీయ విధానం ప్రకారం బీసీ ం మహిళా కలయికకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ మహిళలకు ఆశించిన ప్రాతినిధ్యం దక్కలేదనే అసంతృప్తి క్యాడర్‌లో ఉంది. ఆ లోటును భర్తీ చేస్తూ, అత్యున్నత విద్యావంతురాలైన నిఖార్సయిన బీసీ-బి పద్మశాలి మహిళ అయిన జక్కని అనిత ని ఎంపిక చేయడం ద్వారా కాంగ్రెస్ అధిష్టానం రాష్ట్రంలో నైతిక సమతుల్యతను సాధించగలదు.

**30 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పద్మశాలి ఓట్ల ఏకీకరణ**

మునుగోడు, సిరిసిల్ల, భువనగిరి, వరంగల్, సిద్దిపేట, కరీంనగర్ వంటి దాదాపు 30కి పైగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో పద్మశాలి , నేత కార్మికుల జనాభా గెలుపోటములను శాసించే స్థాయిలో ఉంది. ప్రస్తుతం చట్టసభల్లో ఎమ్మెల్యే, ఎంపీ ఈ సామాజిక వర్గానికి సరైన ప్రాతినిధ్యం లేదనే అసంతృప్తి ఉంది. ఎన్నడూ పార్టీ మారకుండా నమ్మకంగా ఉన్న ఒక చదువుకున్న పద్మశాలి మహిళకు ఎమ్మెల్సీ ఇవ్వడం ద్వారా యావత్ చేనేత సమాజం కాంగ్రెస్ వైపు బలమైన ఓట్ బ్యాంక్‌గా మారుతుంది. ప్రస్తుతం ఆమె తెలంగాణ చేనేత అభివృద్ధి సంస్థ టి హెచ్ డి సి ఎల్ వైస్ చైర్మన్‌గా ఉన్నప్పటికీ, ఈ కార్పొరేషన్ బైలాస్ ప్రక్రియ ఇంకా పెండింగ్‌లో ఉన్నందున, ఆమెను నేరుగా చట్టసభకు (ఎం ఎల్ సి) పంపడం ద్వారా చేనేత కార్మికుల సమస్యలను మరింత చట్టబద్ధంగా, అధికారికంగా అసెంబ్లీలో వినిపించే అవకాశం దక్కుతుంది. స్వాతంత్ర్య సమరయోధుల ఉ తెలంగాణ ఉద్యమ కుటుంబ నేపథ్యం:

ఆమె తాతగారు లేట్ దాసు లింగయ్య , నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఐఎన్ఏ తో అనుబంధం కలిగి, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన ఫ్రీడమ్ ఫైటర్. ఆమె తల్లిగారు తొలిదశ తెలంగాణ ఉద్యమంలో జైలుకు వెళ్ళిన ఉద్యమకారిణి. ఈ భావోద్వేగ నేపథ్యం రేవంత్ రెడ్డి 'ఉద్యమకారులకు ప్రాధాన్యత' 'త్యాగాల కుటుంబాలకు గుర్తింపు' అనే నినాదానికి సరిగ్గా సరిపోతుంది.

**ముగింపు:**

మిగిలిన గవర్నర్ కోటా స్థానాల సామాజిక సమీకరణాలను దెబ్బతీయకుండా, ఒకే నిర్ణయంతో బీసీ కోటా, మహిళా కోటా, చేనేత సామాజిక వర్గ కోటాను భర్తీ చేయగల ఏకైక వ్యూహాత్మక అభ్యర్థి జక్కని అనిత . 2005 నుండి పార్టీని నమ్ముకుని స్థిరంగా నిలబడిన ఈ నిఖార్సయిన మహిళా నాయకురాలికి కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టీపీసీసీ నాయకత్వం తగిన న్యాయం చేస్తారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



## కేటీ దొడ్డి మండలంలో విబి జి రామ్ జి పనుల పరిశీలన

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07(ప్రభాత ఉదయం):**

కేటీ దొడ్డి మండలంలోని వెంటపురం, పాతపాలెం గ్రామాల్లో విబిజి రామ్ జి పథకం కింద చేపట్టిన ఫార్మ్ పాండ్ పనులను అదనపు కలెక్టర్ బి.నర్సింగ్ రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చేపట్టిన ఫార్మ్ పాండ్ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల నాణ్యత, పనుల అమలు తీరు , నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పనులు జరుగుతున్న తీరును తనిఖీ చేశారు. ఉపాధి హామీ కింద చేపడుతున్న పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసి, గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు మరియు వ్యవసాయానికి ఉపయోగకరంగా ఉండేలా పనులను చేపట్టాలని సూచించారు. అలాగే పనుల రికార్డులు, కొలతలు మరియు సంబంధిత వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ పనులను పారదర్శకంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.




## ఇంజనీర్ కోల అన్నారెడ్డికి ఘన సన్మానం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7 (ప్రభాత ఉదయం):**

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఇంజనీర్ కోల అన్నారెడ్డి గారిని అభినందిస్తూ నేడు అచీవర్స్ యాక్టివ్ హై స్కూల్, కరీంనగర్లో ఘనంగా సన్మానించారు. అచీవర్స్ యాక్టివ్ హై స్కూల్ మరియు అలయన్స్ క్లబ్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోల అన్నారెడ్డి గారిని శాలువాతో సత్కరించి, ఆయన సాధించిన విజయానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సమాజ సేవలో మరింత ముందుకు సాగుతూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెర్మాల వెంకటేశ్వర్లు, చెర్మాల పల్లవి, పవన్ కుమార్ వైద్య. డా. ఎ. శ్రీనివాస్ , కొంజర్ల మహేష్,పూలాల శ్యామ్, చింతల కిషన్ తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ బృంద సభ్యులు, ఇతర ప్రముఖులు కోల అన్నారెడ్డి కి అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.






## రామడుగు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు విజయవంతం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7 (ప్రభాత ఉదయం):**

రామడుగు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ , పాలకవర్గం వార్డు సభ్యులు ఆధ్వర్యంలో కరీంనగర్ చెందిన వరుణ్ హాస్పిటల్ సౌజన్యంతో రామడుగు గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరం లో దాదాపు 200 మందికి పైగా కంటి పరీక్షలు చేసుకోవడం జరిగింది. ఇట్టి వైద్య శిబిరం నిర్వహించినందుకు గ్రామస్తులు హాస్పిటల్ యాజమాన్యానికి, గ్రామ పంచాయతీ పాలకవర్గం కు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహమ్మద్ మొహిజ్ ఉప సర్పంచ్ పెండోట రాజు , పాలకవర్గం వార్డు సభ్యులు మామిడి దిలీప్ కుమార్, కర్నె శ్రీలత - శ్రీనివాస్,ఎండీ ఆరీఫ్,సిరికొండ పల్లవి - సాయి తేజ, మ్యాడారం అర్చన - అనిల్,నీలం అరుణ - లక్ష్మణ్,రాగం స్వప్న - రవి,సామంతుల సుజాత - తిరుపతి,కారుపాకల నరేష్,మామిడి శ్రవణ్,చంద అనిల్, మామిడి కుమార్, సిరిగిరి వెంకటేశం హాస్పిటల్ యాజమాన్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.



## వెంకటాపురం గ్రామాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07(ప్రభాత ఉదయం):**

కేటిదొడ్డి మండలంలో వెంకటాపురం గ్రామాన్ని బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు సందర్శించారు. వెంకటాపురం జిపిలో ఫీడర్ ఛానల్, ఎస్బీఎం సిఎస్సి కేంద్రం పరిశీలనఉపాధి హామీ కూలీలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ముఖాముఖి పర్యటనలో భాగంగా గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ ఫీడర్ ఛానల్ పనులు, స్వచ్ఛ భారత్ మిషన్ (రూదీవీ) ప్రాజెక్టు కింద నిర్మిస్తున్న సిఎస్సి (జూజ) కేంద్రాన్ని సదరు అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శారదమ్మ, పంచాయతీ కార్యదర్శి , సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు మరియు ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకుంటూ, ఉపాధి హామీ పథకంలో కూలీలు గరిష్ట దినసరి వేతనం పొందడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు అనుసరించాల్సిన పద్ధతులపై కూలీలకు సవివరంగా అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో పూర్తి చేసిన ఫామ్ పాండ్ పనులను తనిఖీ చేసి, పనుల నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో జల సంరక్షణకు, వ్యవసాయాభివృద్ధికి ఇటువంటి ఫామ్ పాండ్లు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.






## ఎస్.జి.ఎఫ్. రాష్ట్ర స్థాయి అండర్-14 బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపిక

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7 (ప్రభాత ఉదయం):**

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు వారు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని మరియు క్రీడల్లోని విషయాలను విశ్లేషించి పట్టు సాధించాలని టేబుల్ టెన్నిస్కు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని అదే విధంగా ఈ క్రీడను రాయల్ గేమ్గా పరిగణించడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ క్రీడను ఆడడం ద్వారా శారీరకంగా ధృడపడుతారని ప్రత్యేకంగా ఆలోచన విధానం సైతం మారుతుందని వారు అభిప్రాయపడ్డారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులు శిక్షణ ఇప్పిస్తూ వివిధ టోర్నమెంట్లకు ఎంపిక చేస్తున్నామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్లోని ఒక ప్రైవేట్ అకాడమీలో నిర్వహించినటువంటి ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి అండర్ 14 బాలబాలికల టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్లో పాఠశాలకు చెందినటువంటి కళ్యాణం సహార్ష్ సాయి, 8వ తరగతి ఉ హమ్సికామణి, 8వ తరగతి, అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడమే కాకుండా త్వరలో నిర్వహించబోయే ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్-14 బాల బాలికల టేబుల్ టెన్నిస్ పోటీలకు సైతం అర్హత సాధించారని హర్షం వ్యక్తం చేశారు మరియు పుష్పగుచ్ఛాలను అందజేసి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, న్యాయమ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## చిన్న కంజర్లలో బతుకమ్మ నిమజ్జనంకు ఘాట్ ఏర్పాట్లు

**కౌన్సిలర్ మల్లేపల్లి శ్రీనివాస్**

**పఠాన్ చెరు, అక్టోబర్ 07**

ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని చిన్న కంచర్ల గ్రామంలో తెలంగాణలో జరిగే సద్దుల బతుకమ్మ, పండుగ సందర్భంగా కంచర్ల లోని కోపు చెరువు వద్ద ఘాట్ (మెట్లు ) పనులు ఇంద్రేశం మున్సిపాలిటీ చిన్న కంచర్ల, 1వ వార్డు కౌన్సిలర్ మల్లెపల్లి శ్రీనివాస్,18వ వార్డు కౌన్సిలర్ భూపాల్ గౌడ్, పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మల్లేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. త్వరలో జరగబోయే తెలంగాణ ప్రతీకగా నిలిచే పండుగ బతుకమ్మ పండుగ, సద్దుల బతుకమ్మ చిన్న కంజర్లలో జరిగే పండుగకు మహిళలకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చెరువు దగ్గర, లైట్లు , మెట్లు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిల్ ఆర్ కృష్ణ, రామచంద్రారెడ్డి, నాగభూషణం, మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608